ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 11-03-2025 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించడంలో వైద్యులు, పరిశోధకుల పాత్ర కీలకమని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు.

2. ఈశాన్య ప్రాంత విద్యార్థులు ఉద్యోగాల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేదని, తాము నివసించే ప్రాంతాల్లోనే ఉపాధి అవకాశాలు లభిస్తాయని కేంద్ర హోం మంత్రి అమిత్ షా హామీ ఇచ్చారు.
3. సూర్యఘర్ పథకం వల్ల 10 లక్షల ఇళ్లకు సౌరశక్తితో విద్యుత్ సౌకర్యం లభించిందని కేంద్ర నూతన పునరుత్పాధక ఇంధన శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి తెలిపారు.
4. పాకిస్తాన్ లోని బలుచిస్తాన్ లో గల మాచ్ ప్రాంతంలో ఈరోజు ఒక రైలుపై సాయుధ ఉగ్రవాదులు చేసిన దాడిలో ఆరుగురు సైనిక సిబ్బంది మరణించారు.

**EVE PRESIDENT-AIIMS PUNJAB**

ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించడంలో వైద్యులు, పరిశోధకుల పాత్ర కీలకమని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. పంజాబ్ లోని బటింటాల్ ఆల్ ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ మెడికల్ సైన్సెస్ తొలి స్నాతకోత్సవంలోవైద్య విద్యార్థులను ఉద్దేశించి ఈరోజు రాష్ట్రపతి ప్రసంగించారు. ఆరోగ్యకరమైన జీవనశైలి, మెరుగైన వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించే దిశగా వ్యవసాయ, పర్యావరణ నిపుణులతో కలిసి పరిశోధనలు చేయాలని రాష్ట్రపతి ఎయిమ్స్ వైద్యులకు పిలుపునిచ్చారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల జరిగే శారీరక, మానసిక హానీ గురించి ప్రజలలో అవగాహన కల్పించాలని అన్నారు. స్వచ్ఛంద సంస్థలు, ఆధ్యాత్మిక

సంస్థలతో చేయి కలిపి ఈ అంశాలపై ప్రచారం చేయాలని కోరారు. విద్యార్థులకు పట్టాలు, పతకాలను రాష్ట్రపతి అందజేశారు.

**సౌండ్ బైట్ ముర్ము**

**ఎస్. ఎస్.డి**

## PRESIDENT- CHANDIGARH

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము  రేపు చండీగడ్ లో జరగనున్న పంజాబ్ విశ్వ విద్యాలయ 72వ స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పట్టాలు ప్రదానం చేసి విద్యార్థులు, ఉపాధ్యాయులను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగిస్తారు. రాష్ట్రపతి రాక సందర్భంగా పంజాబ్ విశ్వ విద్యాలయ స్నాతకోత్సవ సన్నాహాలతో పాటు గట్టి భద్రతా ఏర్పాట్లను చేసింది. భద్రతా ఏర్పాట్లను విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సులర్ స్వయంగా పర్యవేక్షించారు. స్నాతకోత్సవ కార్యక్రమాన్ని సామాజిక మాధ్యమాల ద్వారా ప్రత్యక్షంగా చూడవచ్చని కార్యక్రమం లింక్ రేపు అందుబాటులోకి వస్తుందని అన్నారు.

**ఎస్. ఎస్.డి**

## EVE SHAH NORTH EAST

ఈశాన్య ప్రాంత విద్యార్థులు ఉద్యోగాల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేదని, తాము నివసించే ప్రాంతాల్లోనే ఉపాధి అవకాశాలు లభిస్తాయని కేంద్ర హోం మంత్రి అమిత్ షా హామీ ఇచ్చారు. ఈరోజు న్యూఢిల్లీలో    SEIL నిర్వహించిన యూత్ పార్లమెంట్ లో ఈశాన్య రాష్ట్రాల విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ అమిత్ షా... 2027 నాటికి అన్ని ఈశాన్య రాష్ట్రాల రాజధానులను రైలు, విమాన, రోడ్డు మార్గాల ద్వారా అనుసంధానం చేస్తామని చెప్పారు. బ్రహ్మపుత్ర నదిపై దేశంలోనే అతి పెద్దదైన రైలు కమ్ రోడ్డు బ్రిడ్జిని నిర్మించామని అమిత్ షా తెలిపారు.

**సౌండ్ బైట్ ... అమిత్ షా**

**NSD**

## PM SURYAGHAR

ప్రధానమంత్రి సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన ఈనెల 10వ తేది నాటికి దేశ వ్యాప్తంగా 10.09 లక్షల కనెక్షన్లు పూర్తి చేసి చెప్పుకోదగిన లక్ష్యాన్ని సాధించింది. చండీగఢ్, డామన్ – డయ్యూ ప్రభుత్వాలు రూఫ్ టాప్ లక్ష్యాల్లో నూరు శాతం సాధించాయని, దేశాన్ని క్లీన్ ఎనర్జీ పథంలో నడిపించాయని తెలిపింది. రాజస్థాన్, మహారాష్ట్ర, గుజరాత్, తమిళనాడు వంటి రాష్ట్రాలు కూడా ఈ పథకంలో మంచి పనితీరు కనబరుస్తున్నాయి. సూర్యఘర్ పథకం వల్ల 10 లక్షల ఇళ్లకు సౌరశక్తితో విద్యుత్ సౌకర్యం లభించిందని కేంద్ర నూతన పునరుత్పాధక ఇంధన శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి తెలిపారు. ఇది సౌరశక్తి రంగంలో సుస్థిరతకు, స్వావలంబనకు దారి తీస్తుందని అన్నారు.

**NSD**

## PM-MAURITIUS VISIT

మారిషస్, మాజీ అధ్యక్షుడు సర్ అనిరుద్ జగన్నాధ్, ప్రధాని సర్ శీలో సాగర్ రంగూలం లకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ నివాళులర్పించారు. ఆ దేశంలోని సర్ శివోసాగర్ రామ్ గులామ్ బొటానిక్ గార్డెన్ లో మారిష, దివంగత నేతల సమాధుల వద్ద పుష్ప గుచ్చం ఉంచి తల్లి పేరుతో ఒక చెట్టు కార్యక్రమంలో భాగంగా ఆ దేశ ప్రధాని డాక్టర్ నవీన్ చంద్ర రాంగూలమ్ తో కలిసి మొక్కలు నాటారు. మొక్కలు నాటే కార్యక్రమం ప్రకృతికి అమ్మతానికి, సుస్థిరతకు ఇచ్చే నివాళిగా నరేంద్రమోదీ పేర్కొన్నారు. భారత మారిషస్ దేశాల మధ్య సత్సంబందాలకు పునాదులు వేసిన దివంగత మారిషస్ నాయకులు ఇరువురిని స్మరించి వారి సేవలను కొనియాడారు. పచ్చదనంతో కూడిన పర్యావరణం, మెరుగైన భవిశ్యత్తు కల్పించే దిశగా కృషి చేస్తున్న ఆదేశ ప్రధాని డాక్టర్ రామ్ గులామ్ ను అభినందించారు.

**NSD**

**బ్రేక్**

ఆకాశవాణి జాతీయ వార్తలు వింటున్నారు. మరిన్ని తాజా వార్తల కోసం హైదరాబాద్ ప్రాంతీయ

వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ని ఫాలో అవండి . AIR News Hyderabad YouTube Channel కి సబ్ స్క్రైబ్ చేయండి.

**RS CANCER:**

రానున్న మూడేళ్లలో కేంద్ర ప్రభుత్వం దేశంలోని ప్రతి జిల్లాలో ఒక క్యాన్సర్ డే కేర్ కేంద్రాన్ని ప్రారంభించనుంది. రాజ్యసభలో ఈరోజు అనుబంధ ప్రశ్నలకు సమాధానం ఇస్తూ కేంద్ర ఆరోగ్య మంత్రి జేపీ నడ్డా.... 2025-26 సంవత్సరంలో 200 డే కేర్ క్యాన్సర్ సంరక్షణ కేంద్రాలు ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఇటీవల వెలువరించిన ఒక నివేదికను ఉటంకిస్తూ ఆయన ఆయుష్మాన్ భారత్, ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన కింద స్క్రీనింగ్ జరిగిన 30 రోజుల్లోపుగా క్యాన్సర్ రోగుల చికిత్స ప్రారంభమవుతుందని తెలియజేశారు.

NSD

## PAK-TRAIN ATTACK

పాకిస్తాన్ లోని బలుచిస్తాన్ లో గల మాచ్ ప్రాంతంలో ఈరోజు ఒక రైలుపై సాయుధ ఉగ్రవాదులు చేసిన దాడిలో ఆరుగురు సైనిక సిబ్బంది మరణించారు. రైలు లోని 450 మంది ప్రయాణికులను బందీలను చేశారు. బలుచిస్తాన్ ప్రావీన్స్ లో క్వెట్టా నుండి కైబర్ ఫకుంత్వా లోని పెషావర్ కు వెళ్తున్న – "పెషావర్ క్వెట్టా జాఫర్ ఎక్స్ ప్రెస్ రైలు " పై ఉగ్రవాదులు భారీగా కాల్పులు జరిపారు. దీంతో రైలు పట్టాలు తప్పిందని బలుచిస్తాన్ ప్రభుత్వ ప్రతినిధి షాహిద్ రింద్ తెలియజేశారు. ఈ ఘటనలో మహిళలు, చిన్నారులతో సహా వందలాది మంది ప్రయాణికులను ఉగ్రవాదులు అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. తీవ్రవాద ఏర్పాటువాద బృందం బలోచ్ రిబలేషన్ ఆర్మీ - బిఎల్ఎ ఈ దాడికి తామే బాధ్యులమని పేర్కొంది.

**NSD**

**GOVERNOR:**

ములుగు జిల్లా తాడ్వాయి మండలం కొండపర్తి గ్రామంలో తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఈరోజు పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. గత యేడాది భారీ వర్షాలతో కొండపర్తి గ్రామంలో తీవ్ర నష్టం జరగడంతో మంత్రి సీతక్క విజ్ఞప్తి మేరకు కొండపర్తి గ్రామాన్ని గవర్నర్ దత్తత తీసుకుని అభివృద్ధికి శ్రీకారం చుట్టారు . గ్రామంలో రహదారులను పునరద్ధరించి గ్రామంలోని మహిళలకు,యువతీ, యువకులకు ఉపాధి కల్పనలకు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ను,కుట్టు మిషన్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గవర్నర్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఏక్ భారత్ శ్రేష్ట్ భారత్ నినాదంతో స్థానిక సంస్కృతిని పెంపొందించే దిశగా ముందుకు సాగుతున్నామని అన్నారు. కొండపర్తి ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని దేశ వ్యాప్తంగా ఆదర్శంగా నిలవాలని కోరారు.

bite

**పిటిసి ములుగు**

**ASSEMBLY:**

తెలంగాణ రాష్ట్ర శాసనసభ బడ్జెట్ సమావేశాలు రేపు ప్రారంభం కానున్నాయి . గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఉభయ సభలను ఉద్దేశించి చేసే ప్రసంగంతో ఈ సమావేశాలు ప్రారంభమై అనంతరం సభలు వాయిదా పడతాయి . శాసనసభ కార్యకలాపాల సలహా సంఘం రేపు సమావేశమౌతుంది. అధికార కాంగ్రెస్ పార్టీ , ప్రతిపక్ష బీఆర్ఎస్ శాసనసభకు తమ , తమ వ్యూహాలను రూపొందించుకున్నాయి.

MSL

**WEATHER:**

రానున్న మూడు రోజుల్లో తెలంగాణలో అక్కడక్కడ ఉదయం పూట పొగ మంచు నెలకొంటుందని వాతావరణ కేంద్రం తెలియచేసింది . అదే సమయంలో రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు 2 డిగ్రీల నుంచి 4 డిగ్రీల సెల్సియస్ మేరకు పెరగవచ్చునని కూడా తెలిపింది.

పిఎస్

**ఎండ్ ...**

ఆకాశవాణి జాతీయ వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి రేపు ఉదయం 7 గంటల 05 నిమిషాలకు జాతీయ వార్తలు వినవచ్చు.

**GAURAV EP-I 11.03.2025**

**PM-MAURITIUS VISIT**

Prime Minister Narendra Modi paid homage to former President of Mauritius Sir Anerood Jugnauth and former Prime Minister of Mauritius Sir Seewoosagur Ramgoolam at Sir Seewoosagur Ramgoolam Botanic Garden in Pamplemousses today. In a social media post, Prime Minister Modi recalled the enduring legacies of the two leaders in the progress of Mauritius and their role in building a robust foundation for India-Mauritius ties. Following the wreath laying ceremony, Mr Modi and the Prime Minister of Mauritius Dr. Navinchandra Ramgoolam planted a tree as part of the Ek Ped Maa ke Naam initiative in the historic garden. Mr Modi expressed his gratitude and appreciated Dr. Navin Ramgoolam's participation in the initiative stating that it serves as a tribute to nature, motherhood, and sustainability. He further noted that Dr. Ramgoolam's support symbolizes the shared commitment of both countries to fostering a greener and better future.

<><><>**PALLAVI/1544 HRS**

**SHUKLA: SAPNA DP-I 11.03.2025**

**PRESIDENT- CHANDIGARH**

President Smt. Droupadi Murmu will attend the 72nd Annual Convocation of Punjab University at Chandigarh tomorrow as the Chief Guest. She will confer degrees and medals to the students and address the students, teachers and others on this occasion. Extensive preparations are underway in the University campus. The security has been beefed up. Punjab University Vice Chancellor Prof. Renu Vig personally reviewed all arrangements today to ensure the smooth execution of this event. Vice Chancellor Prof. Renu Vig informed that the PU Convocation will be streamed LIVE on various social media platforms. The links for the live stream will be shared tomorrow.

**<><>ASHWANI KUMAR SHARMA/CHANDIGARH/MAIL/1411 HRS**

**GAURAV EP-I 11.03.2025**

**PM SURYAGHAR**

Pradhan Mantri Surya Ghar, Muft Bijli Yojana has achieved a significant milestone by completing 10.09 lakh installations across the country as of the 10th of March. The New and Renewable Energy Ministry, in a statement today said that Chandigarh and Daman and Diu have achieved 100 per cent of their government building rooftop solar targets, leading the nation in clean energy adoption. It highlighted that states like Rajasthan, Maharashtra, Gujarat, and Tamil Nadu are also performing exceptionally well, contributing significantly to the overall installation figures. New and Renewable Energy Minister Prahlad Joshi highlighted in a social media post that this initiative has empowered 10 lakh homes with solar energy. He emphasized that it is driving a new era of sustainability, affordability, and self-reliance. Launched on February 13, the scheme provides free electricity via rooftop solar to 1 crore homes, reducing reliance on conventional power and empowering citizens as energy producers. It also enables every household to contribute to climate change mitigation by reducing carbon emissions.

**PALLAVI/1809 HRS**

**GAURAV EP-I 11.03.2025**

**EVE SHAH NORTH EAST**

Union Home Minister Amit Shah has said that Northeast students will not need to leave their region for work and they will get employment opportunities there. Mr. Shah said this while addressing the students from the Northeast at Youth Parliament organised by Students' Experience in Inter-State Living (SEIL) in New Delhi today. In his address, Mr. Shah underscored that by 2027, the capitals of all the states in the North-East will be connected by train, air, and road. He said that 4800 crore rupees were spent in the vibrant village programme which specifically benefits Arunachal Pradesh. Mr Shah also mentioned that India's largest Rail-cum-Road bridge has been constructed over the Brahmaputra River. He said that a Rail-line is

also being built between Assam and Bhutan.

**(S/B- SHAH)**

<><><>**PALLAVI/RAHISUDDIEN/1815**

**GAURAV: HC EP-I 11.03.2025**
**EVE PRESIDENT-AIIMS PUNJAB**

President Droupadi Murmu has said that doctors and researchers have a big role to play in ensuring a healthy society. Addressing the 1st Convocation of the All India Institute of Medical Sciences (AIIMS) at Bathinda today, the President appealed to AIIMS doctors to conduct research in consultation with agricultural and environmental experts to raise awareness about adopting a healthy lifestyle and better farming methods. The President said that people should be made aware of the physical and mental harm caused by drug addiction. President Murmu also advocated for a public awareness campaign in collaboration with spiritual and social organizations. At the ceremony, the President presented medals and degrees to the newly graduated doctors.

**<><>Rajesh Bali/Jalandhar/ MAIL/ 1706 HRS**
**GAURAV EP-II 11.03.2025**
**PAK-TRAIN ATTACK**

In Pakistan, at least six military personnel were killed and over 450 passengers of Peshawar-Quetta Jaffar Express have been taken hostage after the train came under attack from armed militant in Balochistan's Mach area today. Media reports quoted a spokesperson for the Balochistan government, Shahid Rind saying that, the train, which was traveling from Quetta in Balochistan province to Peshawar in Khyber Pakhtunkhwa, came under heavy fire during the assault leading to its derailment. It was also reported that hundreds of passengers including women and children were held by the militants during the incident. The Baloch Liberation Army (BLA), a militant separatist group operating in the region, claimed responsibility for the attack. The group issued a warning to Pakistan, threatening that any military response would lead to further escalation. Local media reports that authorities are continuing their investigation into the attack, which highlights the ongoing security challenges in the restive province of Balochistan, a region where separatist insurgencies have long been active.

<><><>**SWATI/NET/1758 HRS**